మన సమగ్ర

# ప్రజావాణి

RNI NO:TGTEL/25/A5443

ప్రజావాణి ఎప్పటి వార్తలు అప్పుడే...

5 PM

శనివారం , 24, అక్టోబర్, 2026

తెలుగు డైలీ

MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY

https://epaper.prajavaani.net


## దామరచర్లలో గుంజకు కట్టి

# కొట్టినా తప్పులేదు

- యాద్రి ప్లాంట్‌తో లక్ష కోట్ల అవినీతికి కేసీఆర్ ప్లాన్ చేశారని ఆరోపణ
- విదేశీ బొగ్గు కోసమే దూరంగా ప్లాంట్ నిర్మాణం
- క్షుద్రపూజలు చేసేవాళ్లు నీతులు చెబుతున్నారంటూ హరీశ్‌పై విమర్శలు
- కేసీఆర్ కుటుంబం ఏ వ్యాపారాన్నీ వదల్లేదని ఆరోపణ



**హైదరాబాద్ :** మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై, ఆయన కుటుంబంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని అడ్డం పెటుకుని రూ. లక్ష కోట్ల భారీ అవినీతికి కేసీఆర్ డిజైన్ చేశారని సంచలన ఆరోపణలు చేశారు. ఈ కుంభకోణానికి సూత్రధారి ప్రతిమా శ్రీనివాస్ అని ఆరోపించారు.ప్రపంచంలో ఎక్కడైనా ముడిసరుకు లభించే ప్రాంతంలోనే పరిశ్రమలు స్థాపిస్తారని, కానీ కేసీఆర్ ప్రభుత్వం బొగ్గు లభించే చోట కాకుండా కృష్ణా నదీ పరీవాహక ప్రాంతమైన దామరచర్లలో యాదాద్రి ప్లాంట్‌ను నిర్మించిందని విమర్శించారు. దీనివల్ల రూ.28 వేల కోట్లతో పూర్తి కావాల్సిన ప్రాజెక్టు వ్యయం రూ.37,800 కోట్లకు పెరిగిం దని, అంటే అదనంగా రూ.9,800 కోట్లు భారం పడిందని వివరించారు.40 ఏళ్లలో రూ. లక్ష కోట్ల అవినీతి కోసమే ఈ ప్లాంట్‌ను కేసీఆర్ డిజైన్ చేశారని రేవంత్ ఆరోపించారు. ఈ ప్రాజెక్టును గ్రేడ్-9 బొగ్గుతో నడిచేలా రూపొందించి, ఏటా 14 మిలియన్ టన్నుల బొగ్గును విదేశాల నుంచి దిగుమతి చేసుకునేలా ప్రణాళిక వేశారని మండిపడ్డారు. ఇంత పెద్ద అవినీతికి పాల్పడిన కేసీఆర్‌ను, మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డిని దామరచర్లలో గుంజకు కట్టేసి కొట్టినా తప్పులేదని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము అధికారంలోకి వచ్చాకే ఒడిస్సాలోని నైనీ నుంచి బొగ్గు తెచ్చి రైతులకు విద్యుత్ ఇస్తున్నామని తెలిపారు.

## కేసీఆర్ మిషన్ ఢిల్లీ

# థర్డ్ ఫ్రంట్ దిశగా కదలికలు



**హైదరాబాద్ :** భారత రాష్ట్ర సమితి అది. నేత, మాజీ ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్ రావు త్వరలోనే జాతీయ రాజకీయాల్లో అత్యంత కీలకంగా మారి, ఢిల్లీ పీఠాన్ని శాసించే స్థాయిలో రీ-ఎంట్రీ ఇవ్వబో తున్నారంటూ ఆ పార్టీ వర్కింగ్ ప్రెసి డెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో పెను సంచలనం రేపాయి. తెలంగాణ భవన్‌లో జరిగిన అంబర్‌పేట్ నియోజకవర్గ నాయకుల విస్తృత స్థాయి సమావేశంలో మాట్లాడిన కేటీఆర్, కేంద్ర ంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం బలహీనపడుతోందని, అటు ప్రతిపక్ష కాంగ్రెస్ వైఫల్యాల వల్ల దేశంలో కాంగ్రెసేతర, బీజేపీ యేతర శక్తుల అవసరం త్వరలోనే పరా కాష్టకు చేరుకుంటు ందని ధీమా వ్యక్తం చేశా రు. కేవలం తెలంగాణ రాష్ట్రానికే పరిమితం కాకుండా, జాతీయ స్థాయిలో ప్రాంతీయ పార్టీలను ఏకం చేయడంలో కేసీఆర్ మళ్లీ కీలకపాత్ర పోషిస్తారని స్పష్టం చేయడం గులాబీ శ్రేణుల్లో నయా ఉత్సాహాన్ని నింపిం ది.కేటీఆర్ వ్యాఖ్యల కోసం థర్డ్ ఫ్రంట్ కోసం తెరవెనుక ప్రయత్నాలు జరుగుతున్నాయన్న అభిప్రాయం బలపడుతోంది. 2024 లోక్‌సభ ఎన్నికల తర్వాత కేంద్రంలో బీజేపీ సొంత మెజారిటీ కోల్పోయి మిత్రపక్షాలపై ఆధారపడాల్సి రావడం, మరోవైపు కాంగ్రెస్ నాయకత్వంలోని ఇండియా కూటమిలో అంతర్గత విభేదాలు బయటపడుతుండటం వంటి పరిణామాలను బీఆర్ఎస్ నిశితంగా పరిశీలిస్తోంది. జాతీయ స్థాయిలో రాహుల్ గాంధీ నాయకత్వం వైఫల్యం చెందిందని భావిస్తున్న అనేక ప్రాంతీయ పార్టీలకు బలమైన, అనుభవజ్ఞుడైన ప్రత్యామ్నాయ నాయకత్వం అవసరంగా మారింది. ఈ ఖాళీని భర్తీ చేయడానికే కేసీఆర్ జాతీయ వేదికపై నాన్-కాంగ్రెస్, నాన్-బీజేపీ ఫ్రంట్‌ను మళ్లీ తెరపైకి తెచ్చే వ్యూహంతో ఉన్నారని తెలుస్తోంది. కేటీఆర్ చేసిన ఈ నేషనల్ పొలిటికల్స్ వ్యాఖ్యలు కేవలం జాతీయ స్థాయి కోసమే కాకుండా, తెలంగాణ స్థానిక రాజకీయాలకు కూడా ముడిపడి ఉన్నాయి. గత శాసనసభ ఎన్నికల్లో ఓటమి, అనంతరం పలువురు ఎమ్మెల్యేలు పార్టీ మారడంతో తీవ్ర నైరాశ్యంలో ఉన్న బీఆర్ఎస్ కేడర్‌ను తిరిగి సమీకరించడానికి ఇది ఒక బలమైన ఆత్మవిశ్వాస అస్త్రంగా ఉపయోగపడుతుంది.

## డంపింగ్ యార్డ్ కాలుష్యంపై

# నిరాహార దీక్ష చేస్తా



- జవహర్ నగర్ డంప్ యార్డ్‌పై ఆమరణ దీక్ష చేస్తానన్న మల్లారెడ్డి
- రోజుకు ఇద్దరు అనుమానాస్పదంగా చనిపోతున్నారని ఆవేదన
- డంపింగ్ యార్డ్‌ను వెంటనే తరలించాలని డిమాండ్

**మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా:** జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ సమస్యపై స్థానిక బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి మల్లారెడ్డి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా త్వరలోనే ఆమరణ నిరాహార దీక్షకు దిగుతానని ఆయన ప్రకటించారు. జవహర్ నగ ర్‌పై ఓ అమెరికన్ యూనివర్సిటీ విడు దల చేసిన సర్వే ఫలితాలు తనను తీవ్రంగా కలచివేశాయని అన్నారు.ఈ సందర్భంగా మల్లారెడ్డి భావోద్వేగంతో మాట్లాడారు. "జవహర్ నగర్ నా నియోజకవర్గంలో ఉంది. అది నా గుండెకాయ. ప్రపంచంలోనే అత్యధికంగా మీథేన్ విషవాయువులు విడుదలవుతున్న ప్రాంతాల్లో జవహర్ నగర్ 4వ స్థానంలో ఉందని సర్వే చెప్పడం ఆందోళన కలిగిస్తోంది. ఈ ప్రాంతంలో రోజుకు కనీసం ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పద స్థితిలో మరణిస్తున్నారు. వారి మృతికి కారణాలు తెలియడం లేదు" అని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సమస్యపై మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ స్పందించాలని మల్లారెడ్డి కోరారు. డంపింగ్ యార్డ్‌ను వెంటనే తరలించేలా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని సూచించారు. 2006లో డంపింగ్ యార్డ్ నిర్వహణకు రాంకీ సంస్థతో ఒప్పందం జరిగిందని, కానీ ఆ సంస్థ నిర్లక్ష్యం కారణంగా ఈ ప్రాంతం విషవలయంగా మారిందని ఆయన ధ్వజమెత్తారు.

## తెలుగు రాష్ట్రాల్లో 15 చోట్ల

# ఈడీ మెరుపు దాడులు.




**హైదరాబాద్/ అమరావతి:** తెలుగు రాష్ట్రాల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు మరోసారి మెరుపు దాడులు చేశారు. మనీ లాండరింగ్ నిరోధక చట్టం కింద నమోదైన కేసుకు సంబంధించి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలో హైదరాబాద్, విజయవాడ సహా ఇరు రాష్ట్రాల్లోని మొత్తం 15 ప్రాంతాల్లో ఏకకాలంలో ఈ తనిఖీలు కొనసాగుతున్నాయి. మహారాష్ట్రలోని పూణే సైబర్ క్రైమ్ పోలీసు స్టేషన్‌లో నమోదైన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ దర్యాప్తు వేగవంతం చేసింది. ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్స్, మోసపూరిత ఇన్వెస్టిమెంట్ యాప్‌ల ద్వారా సామాన్యులను ఆకర్షించి వందల కోట్ల రూపాయలు కొల్లగొట్టిన అంతర్రాష్ట్ర ముఠాలను లక్ష్యంగా చేసుకుని ఈ సోదాలు నిర్వహిస్తున్నారు.గత వారం ఉత్తరాదిలోని ఢిల్లీ, ముంబై, గుర్గావ్ నగరాల్లో ఈడీ అధికారులు విస్తృతంగా తనిఖీలు చేపట్టి పలు కీలక పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. ఆ సోదాల్లో లభించిన కీలక సమాచారం, లింకుల ఆధారంగానే ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన ఏజెంట్లు, హవాలా ఆపరేటర్లపై ఈడీ అధికారులు ఫోకస్ చేశారు. నిందితులు బెట్టింగ్ ద్వారా సేకరించిన సొమ్మును షెల్ కంపెనీలు, క్రిప్టోకరెన్సీల మార్గం ద్వారా విదేశాలకు అక్రమంగా తరలించినట్లు ఈడీ ప్రాథమిక విచారణలో గుర్తించింది.

## మాదాపూర్‌లో

# హైడ్రా భారీ ఆపరేషన్.

**హైదరాబాద్, అక్టోబర్ 24:** వాటర్ ట్యాంకర్ల ద్వారా అక్రమ నీటి దందా నిర్వహిస్తున్న వారిపై ఉక్కు పాదం మోపేందుకు హైడ్రా భారీ ఆప రేషన్ చేపట్టింది. మాదాపూర్‌లోని సున్నం చెరువు సమీపంలో అక్రమంగా వేసిన బోర్లను హైడ్రా తొలగిస్తుంది. శనివారం ఉదయం నుంచి జేసీబీల సహాయంతో 10కి పైగా బోర్ కనెక్షన్లను తొలగించింది. భారీ పోలీసు బందోబస్తు మధ్య ఈ ఆపరేషన్‌ను హైడ్రా చేపట్టింది. సున్నం చెరువు పరిసర ప్రాంతాల్లో అక్రమ నీటి దందా జరుగుతోందంటూ హైడ్రాకు ఫిర్యాదులు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో హైడ్రా రంగంలోకి దిగింది.అదీకాక.. ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. అధిక నీటి వినియోగంతో భూగర్భ జలాలు అడుగంటాయి. ఎల్‌నినో ప్రభావం కారణంగా రాష్ట్రంలో ఏర్పడిన పరిస్థితులపై ఇప్పటికే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సమీక్షించారు. కొత్త బోర్లుకు అనుమతి ఇవ్వవద్దంటూ అధికారులను ఆయన ఆదేశించారు. అక్రమ బోర్ల ద్వారా నీటిని అధిక ధరలకు విక్రయించి.. భారీగా సొమ్ము చేసుకుంటున్న వారిపై చర్యలకు హైడ్రా ఉపక్రమించింది. మరో 10 నెలల పాటు ఎల్‌నినో ప్రభావం కారణంగా తీవ్ర పరిస్థితులు ఎదుర్కొవలసి వస్తుందని శుక్రవారం జరిగిన సమీక్ష సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించిన విషయం విదితమే.

## సిద్దిపేటలో దారుణం బాలికపై

# సామూహిక అత్యాచారం

### ఏడుగురి అరెస్ట్



**సిద్దిపేట :** తెలంగాణలోని సిద్దిపేట జిల్లాలో అత్యంత దారుణమైన ఘటన చోటుచేసుకుంది. 15 ఏళ్ల బాలికపై ఏడుగురు వ్యక్తులు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. ఈ ఘటనకు సంబంధించి ముగ్గురు మైనర్లు సహా నిందితులందరినీ పోలీసులు అరెస్ట్ చేశారు. వారిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.పోలీసుల కథనం ప్రకారం.. దసరా పండుగ రోజున బాలిక తల్లిదండ్రులు పొలం పనులకు వెళ్లారు. ఇంట్లో ఒంటరిగా ఉన్న బాలికను గమనించిన నిందితులు, ఆమెను కిడ్నాప్ చేసి సమీపంలోని మరో గ్రామానికి తీసుకెళ్లారు. అక్కడ ఆమెపై సామూహిక అత్యాచారానికి ఒడిగట్టారు. మరుసటి రోజు ఉదయం బాధితురాలిని ఆమె గ్రామ సమీపంలో వదిలిపెట్టి వెళ్లిపోయారు. ఇంటికి చేరుకున్న బాలిక జరిగిన దారుణాన్ని తల్లిదండ్రులకు వివరించడంతో, వారు వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఫిర్యాదు అందుకున్న వెంటనే పోలీసులు రంగం లోకి దిగారు. మద్దూరు ఎస్సై ఎండి.ఆసిఫ్ తెలిపిన వివరాల ప్రకారం, నిందితులు చెరి యాల్ పట్టణం, ధూల్‌మిట్ట గ్రామానికి చెంది నవారిగా గుర్తించారు. ఏడుగురినీ అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరుపర్చగా, న్యాయస్థానం వారికి జ్యుడీషియల్ కస్టడీ విధించింది. నిందితులకు డ్రగ్స్ పరీక్షలు నిర్వహించగా, వారు మాదకద్రవ్యాలు సేవించిన ఆనవాళ్లు కనిపించలేదని పోలీసులు స్పష్టం చేశారు. చట్ట ప్రకారం బాధితురాలు, నిందితుల్లోని మైనర్ల వివరాలను గోప్యంగా ఉంచారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి లోతుగా దర్యాప్తు జరుపుతున్నారు.

## ఏపీలో జెడ్పీటీసీ, ఎంపీటీసీ

# ఎన్నికలకు నామినేషన్ల వెల్లువ



**అమరావతి, అక్టోబర్ 24:** ఏపీలో జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థులు భారీగా నామినేషన్లు దాఖలు చేశారు. 28 జిల్లాల్లో 9829 ఎంపీటీసీలకు గానూ మొత్తం 51,902 నామినేషన్లు దాఖలవగా.. 659 జెడ్పీటీసీ స్థానాలకు గానూ మొత్తం 5,724 నామినేషన్లు దాఖలయ్యాయి. చివరి రోజున 3,315 జెడ్పీటీసీ స్థానాలకు, 25,016 ఎంపీటీసీ స్థానాలకు పార్టీల అభ్యర్థులు నామినేషన్లను దాఖలు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఎంపీటీసీ స్థానాలకు టీడీపీ అభ్యర్థులు మొత్తం 22,013 నామినేషన్లు వేశారు. అలాగే వైసీపీ అభ్యర్థులు 20,556 నామినేషన్లను దాఖలు చేశారు. జనసేన పార్టీ తరఫున 4,609 మంది నామినేషన్లు, బీజేపీ నుంచి 1,150 నామినేషన్లు వేశారు.రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న జెడ్పీటీసీ స్థానాలకు తెలుగుదేశం పార్టీ తరఫున 2,078 నామినేషన్లు దాఖలయ్యాయి. వైసీపీ నుంచి 1,815 మంది నామినేషన్లు వేయగా, జనసేన పార్టీ నుంచి 679, బీజేపీ తరఫున 255 నామినేషన్లు దాఖలు చేశారు. ఇంత భారీ ఎత్తున నామినేషన్లు దాఖలైనప్పటికీ కూటమి ప్రభుత్వంపై వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తప్పుడు ఆరోపణలు చేయడం చర్చనీయాంశంగా మారింది. బెంగళూరు నుంచి రావడం, తప్పుడు ఆరోపణలు చేసి వెళ్లిపోవడం ఇదీ జగన్ హిట్ అండ్ రన్ థియరీ అంటూ కూటమి పార్టీల నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్న పరిస్థితి. కేవలం ప్రెస్‌మీట్లు పెట్టడానికే జగన్ రెడ్డి బెంగళూరు నుంచి అమరావతి వస్తున్నారంటూ విమర్శలు వెల్లువెత్తున్నాయి.

# కౌకొండ గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ప్రశాంత్

**ప్రధాన కార్యదర్శిగా జన్నారపు శ్రావణ్ ఏకగ్రీవ ఎన్నిక**

**కౌకొండ, అక్టోబర్ 24 (ప్రజావాణి):**
హనుమకొండ జిల్లా నడికూడ మండలం కౌకొండ గ్రామంలో నూతన యూత్ కాంగ్రెస్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ యువతను కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి సమన్వయం చేస్తూ, పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనేలా నూతన కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ ఎన్నికలకు నడికూడ మండల అధ్యక్షుడు పర్నం మల్లారెడ్డి ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ముక్కెర సురేష్ గౌడ్,నడికూడ మండల సర్పంచ్ కుండ్ల. మలహాలరావు, పేర్వాల భాస్కరరావు, కౌకొండ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు మోర్తాల రాజు, మాజీ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు మేకల చిరంజీవి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అప్పం కుమార్ స్వామి, ప్రధాన కార్యదర్శి దిగ్గెల వినయ్, మండల సీనియర్ నాయకుడు ధర్ముల సదానందం మరియు మేకల. రవి,రఘుపతి తదితరులు పాల్గొన్నారు.నూతన యూత్ కాంగ్రెస్



కమిటీ వివరాలుకౌకొండ గ్రామ యూత్ కాంగ్రెస్ నూతన కమిటీ పదవులకు ఏకగ్రీవంగా ఎన్నికైనవారు:

– గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు: కౌకొండ ప్రశాంత్– ఉపాధ్యక్షుడు: విఠల్– ప్రధాన కార్యదర్శి: జన్నారపు శ్రావణ్
– కార్యదర్శి: ఆకుల వంశీ– కోశాధికారి: దుమాల రాజేందర్– ప్రచార కార్యదర్శి: మేకల మధు– యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్: శశిధర్కమిటీ సభ్యులు: అనిల్, కార్తీక్, రంజిత్, ప్రవీణ్, శ్రీకాంత్, సాయికిరణ్, నజీర్లను కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు గ్రామంలో యువతను ఏకతాటిపైకి తీసుకువస్తూ, కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలని నాయకులు సూచించారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో యువత భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.

# జెట్పీటిసిగా బోయ గోపాల్ నామినేషన్



**అనంతపురం ప్రజావాణి అక్టోబరు 24** భారత జనతా పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు గౌరవ శ్రీ కొనుకొండ రాజేష్ గారి ఆదేశాల మేరకు కూడేరు మండలం జడ్పిటిసి అభ్యర్థిగా బోయిగోపాల్ కుడేరు మండల అధ్యక్షుడు.నామినేషన్ వేయడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బిజెపి పార్టీ మండల వ్యాప్తంగా అఖండ మెజార్టీతో గెలిపించగలరని ఆయన కోరడం జరిగింది.

# దేవరుప్పుల మండల తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక నూతన కమిటీ ఎన్నిక

**గౌరవ అధ్యక్షుడిగా జేరిపోతుల సాయిలు,**
**అధ్యక్షుడిగా రెడ్డి రాజుల రమేష్**

**జనగామ జిల్లా ప్రతినిధి జె.ఉపేందర్, అక్టోబర్ 23(ప్రజావాణి):**
తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జనగాం జిల్లా అధ్యక్షుడు బొల్లపల్లి శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు ప్రభాకర్ గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం దేవరుప్పుల మండల కేంద్రంలో మండల నూతన కమిటీ ఎన్నిక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో దేవరుప్పుల మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా కడవెండి గ్రామానికి చెందిన జేరిపోతుల సాయిలు, మండల అధ్యక్షులుగా సీతారాంపురం గ్రామానికి చెందిన రెడ్డి రాజుల రమేష్, ఉపాధ్యక్షులుగా కోలుకొండ గ్రామానికి చెందిన మహమ్మద్ కాశీం, ప్రధాన కార్యదర్శిగా కామారెడ్డి గూడెం గ్రామానికి చెందిన బిల్లా తిరుపతిరెడ్డి, కార్యదర్శిగా ధర్మపురం గ్రామానికి చెందిన ధరావత్ కిషన్ నాయక్, సహాయ కార్యదర్శిగా నీర్మాల గ్రామానికి చెందిన ఇంటి మల్లారెడ్డి, కోశాధికారిగా కొత్త జలంధర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా సోమ్లా నాయక్, అమర్ సింగ్, కోతాటి నరసింహులు, సుద్ధపెల్లి సోమయ్య తదితరులు ఎన్నికయ్యారు.



అనంతరం నూతన మండల గౌరవ అధ అధ్యక్షుడు జేరిపోతుల సాయిలు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన తొలి, మలిదశ ఉద్యమకారుల సంక్షేమం, గుర్తింపు కోసం ఐక్యవేదిక నిరంతరం పోరాడుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

**ప్రభుత్వానికి ప్రధాన డిమాండ్లు:**

1. అర్హులైన ప్రతి ఉద్యమకారుడికి 250 గజాల ఇంటి స్థలం కేటాయించాలి.
2. 5 వేల కోట్ల బడ్జెట్ తో ఉద్యమకారుల ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి.
3. అమరుల కుటుంబాలకు నెలవారీ పింఛన్, ఆర్థిక భద్రత కల్పించాలి.
4. ఉద్యమకారులకు, వారి కుటుంబాలకు ప్రత్యేక హెల్త్ కార్డులు, ఉచిత వైద్యం అందించాలి.
5. ఉద్యమకారుల పిల్లలకు ఉచిత విద్య, ఉద్యోగాల్లో ప్రాధాన్యత కల్పించాలి.
6. జార్ఖండ్ తరహాలో బస్సు పాస్, పింఛన్ సౌకర్యాలు కల్పించాలి.

ఈ కార్యక్రమంలో , నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మాజీ మంత్రి హరీష్ రావుకు దసరా శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఉపసర్పంచ్ మల్లేశం

**మన ప్రజావాణి అక్టోబర్ 24 అందోల్: జిల్లా ప్రతినిధి**
అందోల్ మండలంలోని కొండారెడ్డిపల్లి గ్రామ మాజీ ఉపసర్పంచ్ మల్లేశం హైదరాబాద్‌లోని మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు నివాసంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు.



# కాంగ్రెస్ ప్రజా ప్రతినిధుల కు, నాయకులకు జగ్గారెడ్డి సూచన

**మన సమగ్ర ప్రజావాణి సంగారెడ్డి అక్టోబర్:24**
ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ గార్ల ఆధ్వర్యం లో ఢిల్లీ లోని రామ్ లీలా మైదాన్ లో నవంబర్ 1 న భారీ బహిరంగ సభ జరగబోతుంది
ఏఐసిసి పెద్దలు ,పిసిసి అధ్యక్షుడు మహేష్ గౌడ్ , సిఎం రేవంత్ రెడ్డి ల ఆదేశాలమేరకు ఈ సభ కు సంగారెడ్డి నియోజకవర్గం లోని కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రతీ ఒక్క ప్రజా ప్రతినిధి, ముఖ్య నాయకులు, కార్యకర్త లు తప్పకుండా ఈ సభ కు హాజరుకావాలి ప్రతీ ఒక్క ప్రజా ప్రతినిధి, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తమ స్వంత ఖర్చులతో ఈ సభ కు హాజరుకావాలిజిమ్మినవంబర్ 1 ఉదయం 10 గంటల కల్లా ఢిల్లీ కి చేరుకుని సాయంత్రం 5 గంటలకు ఢిల్లీ రామ్ లీల మైదానం లో జరిగే సభ కు హాజరై రాహుల్ గాంధీ ప్రసంగం విన్న తర్వాత తిరుగు ప్రయాణం కావాలి జగ్గారెడ్డి అన్నారు



# భూ వివాదంతో ఐదేళ్లుగా రైతుకు ఇబ్బందులు!

- **అన్నదమ్ముల మధ్య కొనసాగుతున్న భూ తగాదా**
- **కోర్టు ఉత్తర్వులు, రెవెన్యూ నివేదికలపై సమగ్ర విచారణ జరపాలి**

**హుజూర్‌నగర్, అక్టోబర్ 24 (ప్రజావాణి):**
సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం నేరేడుచర్ల మండలం పెంచికలదిన్నె గ్రామంలో అన్నదమ్ముల మధ్య నెలకొన్న భూ వివాదం పోలీస్‌స్టేషన్, తహసీల్దార్ కార్యాలయం వరకు చేరినా సమస్య పరిష్కారం కావడం లేదని రైతు రామారావు ఆవేదన వ్యక్తం చేశారు. గత ఐదేళ్లుగా తన భూమికి సంబంధించి వివాదాలు కొనసాగుతున్నాయని, వ్యవసాయం చేసుకునే సమయంలోనూ ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆరోపించారు. సంబంధిత అధికారులు జోక్యం చేసుకుని న్యాయం చేయాలని ఉన్నతాధికారులను కోరారు.

కుటుంబ భూ పంపకాలతో మొదలైన వివాదం

రామారావు తెలిపిన వివరాల ప్రకారం.. పెంచికలదిన్నె గ్రామానికి చెందిన దివంగత నల్లమల జానకిరామయ్యకు నలుగురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. కుటుంబ సభ్యుల సమక్షంలో నలుగురు కుమారులకు వ్యవసాయ భూములను పంపిణీ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. అందులో పెంచికలదిన్నె రెవెన్యూ పరిధిలోని భూమిని తనకు, తన తమ్ముడు శ్రీనివాసరావుకు సమానంగా పంపిణీ చేసినట్లు తెలిపారు.

తాను ఆర్టీసీ డ్రైవర్‌గా పనిచేస్తూ ఖమ్మంలో నివసించేవాడినని, దీంతో తన వాటా భూమిని సుమారు పదేళ్లపాటు తమ్ముడికి కౌలుకు ఇచ్చినట్లు చెప్పారు. అనంతరం కౌలు విషయంలో విభేదాలు రావడంతో తన భూమిని తానే సాగు చేసుకుంటానని కోరినట్లు తెలిపారు. అప్పటి నుంచి తన భూమికి సంబంధించి వివాదాలు కొనసాగుతున్నాయని ఆరోపించారు.

కోర్టు ఉత్తర్వులున్నా సమస్య పరిష్కారం కాలేదని ఆవేదన

భూమి హక్కులకు సంబంధించి ఇరువురు హుజూర్‌నగర్ జూనియర్ సివిల్ జడ్జి న్యాయస్థానాన్ని ఆశ్రయించి ఇంజక్షన్



ఉత్తర్వులు పొందినట్లు రామారావు తెలిపారు. అయినప్పటికీ వ్యవసాయ పనులు చేసుకునే సమయంలో తనకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. ఈ విషయమై పలుమార్లు నేరేడుచర్ల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు చెప్పారు.

వ్యవసాయ సీజన్ దాటిపోకుండా తన భూమిలో పనులు చేసుకునేందుకు ప్రయత్నించినప్పుడు తనపై, తనకు వ్యవసాయ పనుల్లో సహకరిస్తున్న వారిపై దాడికి దిగినట్లు శ్రీనివాసరావు కుటుంబ సభ్యులపై ఆరోపణలు చేశారు. ఈ ఘటనలపై పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ తనకు న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

రెవెన్యూ నివేదికపై సమగ్ర విచారణ చేయాలి

వివాదానికి సంబంధించి తహసీల్దార్ కార్యాలయం ద్వారా క్షేత్రస్థాయి పరిశీలన జరిపి నివేదిక రూపొందించినట్లు రామారావు తెలిపారు. భూమి చుట్టుపక్కల రైతులు, గ్రామస్థుల నుంచి వివరాలు సేకరించి నివేదిక ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఆ నివేదికలోని అంశాలను పూర్తిగా పరిశీలించి, ఇరుపక్షాల వాదనలను పరిగణనలోకి తీసుకోవాలని కోరారు.

అలాగే భూ రికార్డులు, పట్టా వివరాలు, గతంలో జరిగిన భూ లావాదేవీలపై సందేహాలున్నాయని, సంబంధిత రెవెన్యూ అధికారులు సమగ్రంగా పరిశీలించి వాస్తవాలను వెల్లడించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందుతున్న భూములకు సంబంధించిన రికార్డులను కూడా తనిఖీ చేయాలని కోరారు. ఉన్నతాధికారులు స్పందించాలి

భూ వివాదానికి సంబంధించిన ఫిర్యాదులు, పోలీసుల చర్యలు, రెవెన్యూ నివేదికలు, న్యాయస్థాన ఉత్తర్వులను సమగ్రంగా పరిశీలించి సమస్యను పరిష్కరించాలని రామారావు కోరారు. నేరేడుచర్ల పోలీస్‌స్టేషన్, తహసీల్దార్ కార్యాలయాల్లో గత మూడు నెలల సీసీటీవీ ఫుటేజీని పరిశీలిస్తే సంబంధిత పరిణామాలపై వివరాలు తెలిసే అవకాశం ఉందని పేర్కొన్నారు.

తన భూమిలో ప్రశాంతంగా వ్యవసాయం చేసుకునే అవకాశం కల్పించి, భూ వివాదానికి చట్టపరంగా పరిష్కారం చూపాలని రైతు రామారావు ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు.

# ఖమ్మం గురుకులంలో.. విద్యార్థులకు అందని యూనిఫార్మ్స్....?

**పట్టించుకోని అధికారులు..!**



**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి**
కార్పొరేట్ విద్యను అందించాలని ప్రజా ప్రభుత్వం సంకల్పించి ఆ మేరకు చర్యలు తీసుకుంటున్న నేపథ్యంలో ప్రభుత్వ ఆదేశాలను పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు ఖమ్మం జిల్లాలో బలంగా వినిపిస్తున్నాయి. ప్రధానంగా విద్యార్థులకు అందించాల్సిన యూనిఫామ్స్ కనీస సౌకర్యాలు అందించడంలో విఫలం చెందడంతో విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ప్రభుత్వం స్పందించి విద్యార్థులకు యూనిఫామ్స్ అందించాల్సిన అవసరం ఉన్నదని విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. పలు సమస్యలపై వివరణ కోసం సంబంధిత అధికారులను వివరణ కోరేందుకు ప్రయత్నించగా స్పందించకపోవడం విశేషం.

# జుక్కల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే కు బిచ్కుంద పార్టీ ఆఫీస్ కార్యాలయంలో ఘనంగా దసరా అలయ్ బలయ్ తెలిపిన మాజీ సర్పంచ్ కిషన్ పవర్

- **సావర్ గావ్ మాజీ సర్పంచ్ కిషన్ పవర్ జుక్కల్ ఎమ్మెల్యే హనుమంత్ షిండే కు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు..**
- **జుక్కల్ నియోజకవర్గ ప్రజలకు మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే విజయదశమి**
- **శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ సీనియర్ మాజీ సర్పంచ్ కిషన్ పవర్**

**మన ప్రజావాణి జుక్కల్ ఆర్ సి ప్రతినిధి అక్టోబర్ 24**
విజయదశమి (దసరా) పండుగను పురస్కరించుకొని కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలంలోని సావార్ గావ్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ కిషన్ పవర్ హనుమంత్ షిండే నివాసంలో అలయ్ బలయ్ కార్యక్రమాన్ని ఘనంగా




నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జుక్కల్ నియోజకవర్గ పరిధిలోని జుక్కల్, కౌలాస్, సావర్గావ్, లాడే గావ్ , సోపూర్, లొంగన్, వజ్రకండి, వివిధ గ్రామాల నుండి అలాగే వివిధ మండలాల నుండి తదితర గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే ని మర్యాదపూర్వకంగా కలిసి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే వారి కుమారుడు హరీష్ షిండేకు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. సంప్రదాయం ప్రకారం జమ్మి ఆకులను బంగారంగా భావించి పరస్పరం ఇచ్చిపుచ్చుకుంటూ పండుగ శుభాకాంక్షలు పంచుకున్నారు.

దసరా అలయ్ బలయ్ కార్యక్రమం సంప్రదాయాలు, ఆత్మీయత, సోదరభావానికి ప్రతీకగా నిలిచింది. ఈ సందర్భంగా జుక్కల్ నియోజకవర్గ ప్రజలందరికీ మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామ పార్టీ అధ్యక్షులు అశోక్ పటేల్ , మాజీ ఉపసర్పంచ్ శంకర్, పాల్గొన్నారు..

# శ్రీ చాముండేశ్వరి ఆలయాన్ని దర్శించుకున్న కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణ రెడ్డి

**చిలిపిచేడు, అక్టోబర్ 24 మన ప్రజావాణి నియోజకవర్గం ప్రతినిధి**
చిలిపిచెడ్ మండలంలోని శ్రీ చాముండేశ్వరి దేవాలయాన్ని గురువారం కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణ రెడ్డి దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ అభివృద్ధి పనుల గురించి అర్చకులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన వెంట జిల్లా కార్యదర్శి సత్యనారాయణ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, సీనియర్ నాయకులు దశరథ్, సంతోష్, సత్యం పాల్గొన్నారు.



Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com